
ప్రజాశక్తి
శనివారం 13 జులై 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-వెంకటాచలం



మండలంలోని కసుమూరు ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎంపై అధికారులు చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు కోరారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడారు. పాఠశాలలో పనిచేస్తున్నటువంటి వారిపై అధికారుల అనుమతి లేకుండా మిడ్ డే మిల్స్, స్వీపర్, వాచ్‌మెన్, ఈనెల 8న తేదీ నుండి విధుల నుండి తొలగించడం ఏమిటని పాతవారిని కాకుండా కొత్తవారిని నియమించుకోవడం సరైనది కాదన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నటువంటి కసుమూరు ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎంపై ఉన్నతా ధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పాతవారిని మళ్లీ కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, రైతు సంఘం మండల కార్యదర్శి ఓడూరు వెంకటకృష్ణయ్య, మిడ్ డే మిల్స్ జిల్లా కార్యదర్శి రెహానా బేగం, సిఐటియు మండల కార్యదర్శి ఇరగాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

అడిగేదెవరు..ఆపేదెవరు..?

ఇసుకను తవ్వేసున్నారు
అంతా అధికారపార్టీ నేతల కనుసైగల్లోనే
హడలిపోతోన్న అధికారులు
అవునా..నిజమా..అంటూ వెర్రిముఖాలు

రాష్ట్ర ప్రభుత్వ నూతన ఇసుక విధానం జిల్లా ప్రజలకు కాస్త ఊరట కలిగిస్తోంది..గత ప్రభుత్వం కన్నా కొంత ఉపయోగమేనంటూ వినియోగదారులు సంతోషపడుతున్నారు. సిఎం చంద్రబాబు నాయుడు, ఉన్నత అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చినా జిల్లాలోని కొందరు అధికార పార్టీ నేతలు దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకున్నట్లు ఇసుకను తవ్వేసు కుంటున్నారు. చిన్న చిన్న వాగులు, వంకల్లో స్థానికులు ఇసుక తీసుకెళ్ల వచ్చునని, ఎలాంటి నిబంధనలూ ఉండవని ప్రభుత్వం ప్రకటించింది. ఆత్మకూరు నియోజకవర్గం అనంత సాగరం, మర్రిపాడు, ఇతర ప్రాంతాల్లో భయం లేకుండా జెసిబిలు పెట్టి మరీ లారీల్లో తరలిస్తున్నా జిల్లా అధికారులు చూస్తున్నారు. అధికారపార్టీ నేతలకు ఎదురుచెప్పడం ఇష్టం లేక చూసి, చూడనట్లు వ్యవహరిస్తున్నారు.. ఎవరైనా ప్రశ్నించినా, మీడియా బయటపెట్టినా అవునా...నిజమా మాకు తెలియదే అంటూ వెర్రిముఖాలు పెడుతున్నారు. మైనింగ్, రెవెన్యూ, ఉన్నతాధికారులు సైతం మౌనంగా ఉంటున్నారు. ఈ పరిణామాలతో దొందు దొందే అన్నట్లు ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.



అనంతసాగరంలోని పడమటి కంభంపాడు వద్ద జెసిబిలు పెట్టి లారీల ద్వారా ఇసుక తరలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ జిల్లాలోని వినియోగదారుల కొంత ఉపయోగకరంగా ఉంది. ఇదే సమయంలో అధికార టిడిపి నేతలు మరింత ఉత్సాహంగా కనిపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక విధానం తీసుకొచ్చింది.. 2014-19 వరకు ఎనిమిది ఇసుక రీచ్‌లుండెవి. అక్కడ నుంచి ఉచితంగా వినియోగదారులు ఇసుక తీసుకెళ్లే పరిస్థితులుండేవి. అప్పట్లోనూ కొందరు అక్రమార్కులు రాత్రికి రాత్రే బెంగుళూరు, చెన్నయ్‌కు తరలించే పరిస్థితుల్లో స్వయంగా జిల్లా కలెక్టర్ జాతీయ రహదారులపై నిఘా పెట్టిన సందర్భాలు న్నాయి. మైనింగ్, రెవెన్యూ అధికారులు సైతం రాత్రి, పగలు ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకున్న సందర్భాలు న్నాయి. అయినప్పటికీ కొందరు బడా వ్యాపార వేత్తలు భారీగా డంపింగ్ చేసుకున్న సందర్భాలు న్నాయి. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ఇసుకను ప్రియం చేసిన విషయం తెలిసిందే. భారీగా ధరలు పెంచారు. స్టాక్ పాయింట్స్ పెట్టి అక్కడ నుండి వినియోగదారులు కొనుగోలు చేసేలా చేశారు. మినగల్లు, వెంకటాచలం, పల్లిపాడు, మర్రిపాడు, కావలిల్లో స్టాక్ పాయింట్స్ పెట్టి అమ్మకాలు చేశారు. ఇసుక విధానమే ఆపార్టీకి కొంత నష్టం తెచ్చిపెట్టింది. నెల్లూరు నగరంలో ఒక ట్రాకర్ ఇసుక రూ 5 వేలు, టిప్పర్ ఇసుక రూ. 18 వేలు వరకు పలికింది. అనేక మంది భవనాలు నిర్మించడానికి ముందుకు రాకపోవడంతో భవన నిర్మాణ కార్మికులు, ఆ రంగంపై ఆధారపడి జీవించే ఎందరికో పనిలేకుండా పోయింది. ప్రతి నెలా కోట్లాది రూపాయలు నష్టం వచ్చింది. ఈ పద్ధతి ఎప్పుడు పోతుందా అని అనేక మంది ప్రజలు ఎదరుచూశారు. నూతన ప్రభుత్వం తీసుకొచ్చిన విధానం కొత్త మేర ఉపయోగమే. పూర్తి ఉచితం కాకపోయినా కొంత మేర సబ్సిడీ వస్తుంది. ప్రస్తుత ప్రభుత్వం జిల్లాలో మూడు స్టాక్ పాయింట్స్ పెట్టింది. మినగల్లు, మర్రిపాడు, పల్లిపాడుల్లో ఉన్నాయి. రోజుకు ఒక వ్యక్తి 20 టన్నులు వరకు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. మర్రిపాడు స్టాక్ పాయింట్ నుంచి టన్ను రూ 723, ఉంటే ప్రస్తుతం దానిని రూ. 370 చేశారు. మినగల్లు పాయింట్ నుంచి రూ. 650 వసూలు చేస్తే దానిని రూ.370 చేశారు. ఒక ట్రాక్టర్‌కు నాలుగన్నర టన్నులు ఇసుక పడుతోంది. రూ. 1665 అవుతోంది. దూరాన్ని బట్టి రవాణా ఛార్జీలు వెయ్యి వరకు అవుతాయి. ట్రాక్టర్ ఇసుక రవాణాతో కలిపి రూ.2500 నుంచి రూ.2700 వరకు ఖర్చు అవుతోంది. టిప్పర్ ఛార్జీలు అందుకు అనుగుణంగా ఉంటాయి. ప్రస్తుతం మూడు స్టాక్ పాయింట్‌ల్లో 1,75,301 టన్నులు ఇసుక అందు బాటులో ఉంది. మర్రిపాడులో 1.25 లక్షలు, మినగల్లులో 41,885 టన్నులు, పల్లిపాడులో 8,205 టన్నులు సిద్ధంగా ఉందని మైనింగ్ అధికారులు చెబుతున్నారు.

అడిగేదెవరు..అపేదెవరు..?

రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక విధానం వినియోగదారులకు కాస్త ఊరటి నిచ్చింది. ఇదే సమయంలో టిడిపి నేతలు స్టాక్ పాయింట్‌లో ఉన్న ఇసుకను తవ్వేస్తున్నారు. గత పది రోజుల్లో మర్రిపాడు పాయింట్ నుండి సుమారు లక్ష క్యూబిక్ మీటర్ల తవ్వేశారు. సుమారు రూ. 10 కోట్లు విలువైన ఇసుక తరలించుకు పోయారు. తాజాగా అనంతసాగరం పడమటి కంభం పాడు నుండి తవ్వకాలు చేస్తున్నారు. జెసిబి పెట్టి లారీల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నా ఒక్క అధికారి పట్టించు కోవడం లేదు. మైనింగ్, రెవెన్యూ అదికారులు నిఘా పెట్టాల్సింది పోయి అవునా అంటూ తెల్లమొహం వేస్తు న్నారు. ప్రస్తుతం నూతన ప్రభుత్వం రావడంతో బదిలీలకు భయపడి ఏ ఒక్క అధికారి నోరు మెదపడం లేదు. కొందరు టిడిపి చోటానాయకుల బెదిరింపులకు భయపడి పోతున్నారు. మాకు ఏం తెలియదు సార్, అంతా పెద్దసార్లు చెప్పినట్లు చేస్తున్నాం అంటూ చేతులు దులుపుకుంటు న్నారు. ఉన్నత అధికారుల జోక్యం చేసుకోకపోతే ఇసుక అక్రమ రవాణా అరికట్టే పరిస్థితులు కనిపించవు. అడిగేదెవరు, ఆపేదెవరు అంటూ కొందరు రెచ్చి పోతున్నారు. గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని చెప్పిన నేతలు ఇప్పుడు అదే పనిచేస్తుండడంతో ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రేపు జిల్లాకు రానున్న జలవనరులశాఖ మంత్రి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాకు చెందిన మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ ఆహ్వానం మేరకు జిల్లా వరప్రసాదిని అయిన సోమశిల జలాశయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించేందుకు రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సోమశిల సందర్శనకు విచ్చేయనున్నారు. ఆదివారం ఉదయం సోమశిల జలాశయాన్ని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణలతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించనున్నారు. అనంతరం సోమేశ్వరాలయం, కండలేరు రిజర్వాయరును మంత్రులు పరిశీలించనున్నారు. సోమశిల, కండలేరు జలాశయాల అభివృద్ధి, పురాతన సోమేశ్వరాలయ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను మంత్రులు ఆనం, నారాయణ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడి దృష్టికి తీసుకెళ్లి ప్రాథమికంగా చేపట్టాల్సిన పనులను మంత్రికి వివరించనున్నారు. అనంతరం కండలేరు జలాశాయ అతిథి భవనంలో మంత్రులు జలవనరులశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ప్రధానంగా సోమశిల ఆఫ్రాన్, రక్షణ గోడ నిర్మాణ పనులు, గేట్ల మరమ్మతులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేసే లా మంత్రులు ఇరిగేషన్ మంత్రికి వివరించనున్నారు.

సబ్ కలెక్టర్‌కు ధన్యవాదాలు

ప్రజాశక్తి-కందుకూరు

సబ్ కలెక్టర్ విద్యాధర్‌కి సిపిఎం కందుకూరు పట్టణ కార్యదర్శి ఎస్‌ఏ గౌస్ ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు.పట్టణ పారిశుధ్యం ,మంచినీరు, ట్రాఫిక్ సమస్యలపై సిపిఎం పట్టణ కమిటీ సబ్ కలెక్టర్‌కి పట్టణ సమస్యలపై అర్జీ ఇచ్చిన విషయం తెలిసిందే.సమస్యలుతెలియజేయగా వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్, సిబ్బంది ,పట్టణ ఎస్‌ఐ ,పోలీసు ఇతర అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారంకు కృషి మొదలుపెట్టారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు కృషి కొనసాగించాలని కోరుతూ సిపిఎం కందుకూరు పట్టణ కమిటీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పెర్కోన్నారు. అధికారులు చేస్తున్న కృషికి పట్టణ ప్రజల సహకారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రొట్టెలపండుగకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి-నెల్లూరు



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ కోటంరెడ్డి

17వ తేదీనుంచి 5 రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగే రొట్టెల పండుగకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులు కల్పన, పారిశుధ్య నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పక్కా ప్రణాళిక ప్రకారం పూర్తి చేసి సర్వం సిద్ధం చేయాలని రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వివిధ శాఖల అధికారులకు సూచన చేశారు. శుక్రవారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి బారాషహీద్ దర్గాను, రొట్టెల పండగ సందర్భంగా ఆ ప్రాంతంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగకు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు మీడియా ప్రతినిధులు చేసిన సూచనలను తప్పకుండా పాటిస్తామన్నారు. బారాషహీద్ దర్గాలో రూరల్ లో ఉండటం అదృష్టంగా భావిస్తున్నా అధికార పార్టీ ఎంఎల్‌ఎగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఇది తొలి ఆధ్యాత్మిక పండుగ అని అన్నారు. అందుకే అధికారులు, ముస్లిం మతపెద్దలు, దర్గా కమిటీ సభ్యుల సూచనలు సహాయ సహకారాలతో రొట్టెలపండుగను విజయవంతం చేసేందుకు ముందుకు సాగుతామన్నారు. ఆ బారాషాహీదుల ఆశీస్సులు ఉంటేనే ఈ బారాషాహీద్ దర్గాకి ఛైర్మెన్ కాగలరని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, బారాషహీద్ దర్గా ఉత్సవ కమిటీ ఛైర్మెన్ ఖాదర్ బాషా, ముస్లిం మతపెద్దలు, ఈద్గా కమిటీ సభ్యులు, ముస్లిం నాయకులు సయ్యద్ షమీ హుస్సేన్, షంషుద్దీన్, సాబీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు పట్టణ మున్సిపాలిటీలో

కార్మికుల సంఖ్యను పెంచాలి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు మున్సిపల్ కమిషనర్ కెవి కృష్ణారెడ్డికి సిఐటియు, ఏఐటియుసి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సమస్యలపై వినతి పత్రం అందజేశారు. పట్టణంలో పెరిగిన జనాభా పెరిగిన నివాస ప్రాంతాల సాంద్రతను బట్టి 150 మంది కార్మికుల సంఖ్యను పెంచాలని, కార్మికుల మస్టర్ పాయింట్ వద్ద వర్షాలు ఎండలకి ఎలాంటి రూములు లేకపోవడం వలన రోడ్డుపక్క బంకుల కింద చెట్ల కింద కూర్చోవాల్సి వస్తుందన్నారు. మాస్టర్ పాయింట్ లో మంచినీళ్ళు, టాయిలెట్ల సౌకర్యం కూడా లేవని వెంటనే వాటిని కల్పించాలని కోరారు. పుష్కట్లు ఆటోలు ట్రాక్టర్లు వెంటనే రిపేరు చేపించాలని పనిముట్లు ఇవ్వాల కోరారు.పండగ సెలవులు క్యాజువలు మంజూరు చేయాలని, ఇఎస్‌ఐ, పిఎఫ్ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆర్నెల్లకోసారి కార్మికులతో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పట్టణ పారిశుధ్యంపై సమీక్షించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి కార్మికులకు రావాల్సిన బెనిఫిట్ సకాలంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రంలో సిఐటియు, ఎఐటియుసి నాయకులు ఎస్‌ఏ గౌస్, సురేష్, ఆనందమోహన్, మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం ఇచ్చే సమస్యల పై మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ అందరూ ఉమ్మడిగా పారిశుధ్యంపై పనిచేయాలని, సమస్యలను సకాలంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు అందరూ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆరుగురు విద్యార్థులకు ట్రిపుల్ ఐటిలో సీట్లు

ప్రజాశక్తి-లింగసముద్రం



లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన ఆరుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటిలో సీట్లు సాధించారని ఇన్‌ఛార్జి పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎం.కొండయ్య చెప్పారు. 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మొదటి ఆరు స్థానాల్లో నిలిచిన ఒక అబ్బాయి, ఐదుగురు అమ్మాయిలు ట్రిపుల్ ఐటి సీట్లు సాధించాలని తెలిపారు.దేపూరి కిషోర్, కరేటి నవ్యశ్రీ కు ఇడుపులపాయలో,యేసుపోగు శృతికి నూజివీడులో, జిడ్డి మైథిలి, మల్లే లక్ష్మీ హేమసుధ,షేక్ రిజ్వానా లకు ఒంగోలులోను సీట్లు వచ్చినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వీరిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

కౌలు రైతులకు అవగాహన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు



మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

క్రాప్ కల్టివేటర్ రైట్ సర్టిఫికెట్స్ (సిసిఆర్సి)పై రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వివి శిరీష రాణి సూచించారు. శుక్రవారం తోట పల్లిగూడూ రు మండలం వరిగొండ, చిన్నచెరుకూరు, న రుకూరులలోని రైతు సేవా కేంద్రాలలో సిసిఆర్సి కార్డు ల పై రైతులకు అవగాహన సదస్సులు జరిగాయి. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ కౌలు పత్రాల ద్వారా కౌలు రై తులు బహుళ ప్రయోజనాలు పొందే అవకాశాన్ని ప్ర భుత్వం కల్పించింద ని తెలిపారు. పంట సాగు ధ్రువీకర ణ పత్రము అనేది భూ యజమానులకు, సాగుదారుల కు మధ్య జరిగే ఒప్పందమని చెప్పారు. గ తంలో రైతులు ఈ పత్రం లేకుండా కేవలం నోటి మాట ద్వారా భూ య జమానుల నుంచి పొలాలు తీసుకొ ని పంట సాగు చేసేవారన్నారు. ఈ నేపథ్యంలో ప్రకతి వై పరీత్యాల ద్వారా పంట నష్టం జరిగినప్పుడు కౌలు రైతు లు నష్ట పోయేవారని తెలిపారు. దీన్ని నివారిం చేందు కోసమే ప్రభుత్వం పంట సాగు ధ్రువీ కరణ చట్టం తీసుకువచ్చిందని చెప్పారు. సదస్సులో సర్పంచ్ లు, గ్రా మ వ్యవసాయ సహాయకులు ప్రసన్న, శివకుమార్, నిరీషా, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఆర్‌ఆర్‌పాలెం రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-లింగసముద్రం



అధ్వానంగా ఉన్న రోడ్డు

మెయిన్ రోడ్డు నుంచి గ్రామంలోకి వెళ్లే మట్టిరోడ్డు గుంతల మయంగా మారడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొగిలిచర్ల తారు రోడ్డు నుంచి ఆర్‌ఆర్ పాలెం గ్రామంలోకి వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారింది. చిన్నపాటి వర్షం పడిన గుంతల్లో నీళ్లు నిలబడి గ్రామంలో నుంచి తారు రోడ్డు వాహనదారులు గ్రామస్తులు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు.గతంలో పలుమార్లు అధికారులు, పాలకులు దృష్టికి తీసుకెళ్లినా ఈ రోడ్డు దుస్థితి మారలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న చిన్న గ్రామాల్లో సైతం సిమెంట్ రోడ్లు నిర్మాణం చేపట్టి అభివృద్ధి చేస్తున్నప్పటికీ గ్రామానికి ప్రధాన రోడ్డుగా ఉన్న ఈ రహదారిని మాత్రం నిర్మాణం చేపట్టడానికి అధికారులు ప్రజాప్రతినిధులు ముందుకు రావడం లేదు. గతంలో ఒకసారి ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు చేపట్టడంలో అధికారులు విఫలమయ్యారు.దీంతో రోడ్డుపై గుంతలు ఎక్కువయ్యాయి. అధికారులు ఇకనైనా స్పందించి తక్షణమే ఆర్‌ఆర్ పాలెం మెయిన్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

డెంగీ వ్యతిరేక మాసోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు

కోటమిట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కుక్కలగుంటలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డెంగీ వ్యతిరేక మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పెంచలయ్య , జిల్లా మలేరియా అధికారిణి హుసేనమ్మ లు హాజరయ్యారు. ముందుగా డెంగీ వ్యతిరేక మాసోత్సవం లో భాగంగా ప్రజలకు దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. డిఎంహెచ్ఓ పెంచలయ్య మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతోనే డెంగీ వ్యాధిని నివారించగలమని, ప్రజలందరూ తప్పనిసరిగా ఇంటి పరిసరాలలోని వ్యర్థాలను, కృత్రిమ నీటి నిల్వలను తొలగించి దోమలు అభివృద్ధి చెందకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కుక్కలగుంట లోని కాలువను పరిశీలించి వెంటనే శుభ్రపరచాలని వార్డ్ సచివాలయం శానిటరీ కార్యదర్శిని ఆదేశించారు. శానిటరీ కార్యదర్శి వెను వెంటనే శుభ్రం చేయించారు. డిఎంఓ హుసేనమ్మ మాట్లాడుతూ వర్షాకాలం మొదలైంది, వర్షపు నీరు నిల్వలు ఏర్పడి దోమలు వృద్ధి చెందుతాయన్నారు. దోమల వృద్ధిని అరికట్టాలని, వాటిపై యుద్ధం ప్రకటించాలన్నారు. వ్యర్థ నీటి నిల్వలను మట్టితో పూడ్చాలనీ, మురుగు నీటి కాలువలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మంచి నీటి నిల్వలను వారానికి ఒకసారి తొలగించి ఎండబెట్టి ఫ్రైడే డ్రై డే పాటించాలన్నారు. దోమలు పెరగకుండా పరిసరాల్ని శుభ్రపరచి, దోమ లార్వా నివారణ మందులను పిచికారి చేయాలనీ, తద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చన్నారు. దోమలు కుట్టకుండా ప్రజలందరూ తప్పనిసరిగా శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులను ధరించాలన్నారు. దోమకాటుకు గురి కాకుండా ఉండాలని, ఇంటి కిటికీలకు దోమలు రాకుండా మెష్ లు కట్టుకోవాలని, ఇంటి పరిసరాలలో వథాగా పడవేసిన టైర్లు, కొబ్బరి బొండాలు, పగిలిన కుండలు, వాడని కూలర్లు, ప్లాస్టిక్ గ్లాసులు, వాడని రోళ్ళు, తొలగించాలన్నారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ముఖ్యంగా డెంగీ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధులను ముందుగా గుర్తించాలని ఆరోగ్య సిబ్బందినీ ఆదేశించారు. కోటమిట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నవీన్ కృష్ణ, కో ఆర్డినేటర్ తిరుపతయ్య, ఆరోగ్య కార్యదర్శి చాముండేశ్వరి, ఆశా కార్యకర్తలు స్వప్న, భవాని, మలేరియా సహాయ అధికారి నాగార్జున రావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి -ఉలవపాడు : అంతర్జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల శాఖ విభాగం,కళాశాల బీ.సీ.డీ.ఈ అంబాసిడర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ డెంగీ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఎల్ సుధారాణి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హైక్యుగేసి ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ చి.మాణిక్యరావు ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ శివప్రసాద్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి సాయి సురేష్ అధ్యాపక ,అధ్యాపకేతర , విద్యార్థి విద్యార్థులు తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన హెల్మెట్‌ను ధరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ద్విచక్ర వాహనదారులు, స్కూటర్ రైడర్స్ అందరూ తప్పకుండా నాణ్యమైన హెల్మెట్ ను ధరించి వాహనం నడపాలని సీనియర్ సివిల్ జడ్జి వాణి పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.యామిని ఆదేశాల మేరకు స్థానిక ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం రహదారి భద్రత హెల్మెట్ ప్రాముఖ్యత అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెల్మెట్లు నిస్సందేహంగా వాహన రైడర్ అత్యంత ముఖ్యమైన భద్రతా సామగ్రి ఉందన్నారు. జ్యుడీషియల్ మేజిస్ట్రేట్, రైల్వేస్ వినోద్ కుమార్ మాట్లాడుతూ మోటార్ వాహన నియమాల ఉల్లంఘన, వాటి జరిమానాల వివరాలను విశదీకరించారు. మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి అఖిల మాట్లాడుతూ రహదారి ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గించాలని, రోడ్డు ప్రమాదాల గణాంకాలు భారతదేశమంతా ఆశాజనకంగా కనిపించడం లేదన్నారు. ఉప రవాణా కమిషనర్ చందర్ మాట్లాడుతూ న్యాయమూర్తులు తమ వృత్తిలో పూర్తిగా నిమగ్నమైనప్పటికిని, తమ అమూల్యమైన సమయాన్ని రహదారి భద్రతకు సంబంధించి అవగాహన కల్పించడంలో ముందుకు రావటం పట్ల రహదారి భద్రత ఎటువంటి ప్రాముఖ్యత సంతరించుకుందో తెలియజేశారు. కార్యక్రమంలో కావలి అదనపు జూనియర్ సివిల్ జడ్జి విక్రమ్ సింహ, సూళ్లూరుపేట అదనపు జూనియర్ సివిల్ జడ్జి అనూష, ప్రాంతీయ రవాణా శాఖ అధికారి ఇన్‌ఛార్జ్ కొర్రపాటి మురళీమోహన్, మోటార్ వాహన తనిఖీ అధికారులు బాలమురళీకృష్ణ, పూర్ణచంద్రరావు, స్వప్నిల్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, విగ్నేశ్వర్ లాల్, మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

రిసోర్స్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలి

ప్రజాశక్తి నెల్లూరు

జిల్లా పంచాయితీ రిసోర్స్ సెంటర్ భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం నెల్లూరు రూరల్ మండల పరిధిలోని కొత్తూరు వద్ద గల జిల్లా పంచాయితీ రిసోర్స్ సెంటర్ ను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆనంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రధానంగా ప్లాస్టరింగ్, ఫ్లోరింగ్, కాంపౌండ్ వాల్, పెయింటింగ్ మొదలైన పనులను చేపట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు. జిల్లా పరిషత్ లో ఈ భవన నిర్మాణానికి ఉన్న నిధుల వినియోగానికి కమిషనర్ నుంచి అనుమతులు తీసుకుంటామని జిల్లా పరిషత్ సీఈవో కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కన్నమనాయుడు, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, డిప్యూటీ సీఈఓ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమం

ప్రజాశక్తి-నెల్లూరు

కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాలలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, కృష్ణపట్నం టు హైదరాబాద్ పైప్ లైన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా - పక్వాడా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిపిసిఎల్, కెపిసిఎల్ ప్రాజెక్ట్ లీడర్ ఎన్. ఉమా రాణి, బిపిసిఎల్ పైప్ లైన్ ప్రాజెక్ట్ మేనేజర్ కెప్టెన్ యు.నరసింహారావు, సైట్ ఇంజినీర్ బీమ్లా నాయక్ విచ్చేసి మాట్లాడారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనేది పెద్దల మాట. మనం అశ్రద్ధ చేయడం వల్ల గ్రామాలు, నగరాలు, కార్యాలయాలు, వైద్య శాలలు చెత్తా చెదారాలతో నిండిపోతున్నాయన్నారు. దీనిని గుర్తించిన ప్రధాని నరేంద్ర మోడీ భారత దేశాన్ని స్వచ్ఛ భారత్ గా చేయడం కోసం స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమం ఈ నెల 1 నుంచి 15 వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్ర లేఖన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాల కు డస్ట్ బిన్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం భాస్కర్ రావు, ఉపాధ్యాయులు హరీష్, కిరణ్, బిపిసిఎల్ సిబ్బంది, విద్యార్థులు, వలంటీర్ రాశి పాల్గొన్నారు.

'మున్సిపల్'లో సంపు శుభ్రం

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-కందుకూరు



కందుకూరు మున్సి పల్ కార్యాలయం నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్న విషయాన్ని ఈనెల ఎనిమిదో తేదీ మున్సిపల్ ఆఫీసు నిర్వహణ అస్తవ్యస్తం అనే శీర్షికన ప్రజాశక్తిలో వార్త ప్రచురితమైంది. ఆ వార్తకు స్పందించిన అధికారులు సమస్యలను పరిష్కరించడం జరిగింది. కార్యాలయం లో ఉన్న సంపు నీటిలో కుక్కలు కోతులు జలకాలాడుతుండగా ఆ సంపును శుభ్రం చేయడం జరిగింది. అలాగే మున్సిపల్ సిబ్బంది ప్రజలు వాడుకుంటున్న వాటర్ ట్యాంకులు పాసిపెట్టి మురుగునీరు ఉండడాన్ని ప్రజాశక్తి వార్తలో ప్రస్తావించగా దానిని అధికారులు శుభ్రం చేయించారు. అలాగే మున్సిపల్ కార్యాలయం పై మొలిచి ఉన్న చెట్లను కూడా తొలగించడం జరిగింది. పై కార్యక్రమాలను నిర్వహించిన అధికారులు ప్రజాశక్తికి సమాచారం ఇచ్చారు.

టిపిఒపై విజిలెన్స్ ఎంక్వైయిరీ నిర్వహించాలి

-ఇన్‌ఛార్జి డిఆర్‌ఒకు వినతి


ప్రజాశక్తి-నెల్లూరు : టౌన్ ప్లానింగ్ అధికారి (టి.పి.ఒ) అక్రమాలపై విజిలెన్స్ ఎంక్వైయిరీ జరిపించా లని, సిపిఐ ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి డిఆర్ఓ పద్మావతిని కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు వాటంబేటీ నాగేంద్ర మాట్లాడుతూ, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నెల్లూరు నగరంలో భవన యజమానులు, అనేక వ్యాపార సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు జరుపుతున్నారు, పొగతోటలో ఇరిగేషన్ పంట కాలువను కంచర్ల పెంచలయ్య అను వ్యక్తి పూర్వార్జిత స్థలంగా అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకుని, దానిని సందెపూడి వెంకట రమణయ్య అనే వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేశాడు. పంట కాలువ లోపల నుంచి పిల్లర్లు వేసి మూడంత స్తుల వ్యాపార సముదాయాన్ని నిర్మిస్తున్నాడు, దీనిలో ప్రయివేట్ మెడికల్ ల్యాబ్ నిర్వహిం చాలని ఉద్దేశంతో ఆ భవన నిర్మాణం అవుతున్న దని స్థానికులు తెలుపుతున్నారు. పరిసర ప్రాంత ప్రజలు దీనివలన తాము ఇబ్బందులు ఎదుర్కొం టున్నాం, వర్షాకాలంలో నీరు పోక డ్రెయినేజీ వాటర్ అంతా మా ఇళ్లల్లోకి వచ్చేస్తున్నాయన్నారు. దయచేసి దీని ఆపండి అని పలుమార్లు టౌన్ ప్లానింగ్ అధికారికి సచివాలయ సిబ్బందికి విన్నపించుకున్న చర్యలు మాత్రం శూన్యం. ఈ అక్రమ కట్టడాన్ని వ్యతిరేకిస్తున్న స్థానికులను, రౌడీలు చేత బెదిరించడం కూడా జరుగుతున్నది,దీనిపై గతంలో టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి సిపిఐ గా మేము పూర్తి వివరాలుతెలియజేయడం జరిగింది. వారికి నోటీసులు ఇచ్చాం ఎంకరేజ్మెంట్ నోటీసులు ఇస్తామని, టౌన్ ప్లానింగ్ అధికారి పత్రికా ముఖంగా తెలియజేయడం జరిగింది. గతంలో కూడా ప్రస్తుతం ఉన్న టౌన్ ప్లానింగ్ అధికారిపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చిన సంఘటనలు పత్రికలలో ఉన్నాయి. ఇరిగేషన్ కాలువ అక్రమాన్ని చేసి భవన నిర్మాణం చేస్తున్న వెంకటరమణయ్యను కాపాడుతున్నటువంటి టౌన్ ప్లానింగ్ అధికారి మీద చర్యలు తీసుకోవాలి. పి లీలా మోహన్, నరసింహారావు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.




వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

ప్రజాశక్తి-నెల్లూరు



ఎమ్‌డి రెహమాన్(ఫైల్)



భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నవలాకుల తోట మాజీ సర్పంచ్ ఎండి రెహమాన్ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. అభ్యుదయ భావాలు కలిగిన ఎండి రెహమాన్ 1980లో యువజన సంఘంలో చేరి స్థానికంగా నిర్వహించిన పలు సిపిఎం కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 1981లో సిపిఎం సభ్యత్వం తీసుకొని నవలాకుతోట ప్రాంతానికి జరిగిన స్థానిక పంచాయితీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించి ఉప సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 1982లో చోటు చేసుకున్న రాజకీయ కారణాల వల్ల ఇన్‌ఛార్జి సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టి స్థానికంగా పలు అభివృద్ధి పనులు చేపట్టారు. అప్పటి నుంచి వరుగా జరిగిన పంచాయితీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొంది సర్పంచ్‌గా మూడు సార్లు విధులు నిర్వహించారు. 40 సంవత్సరాల పాటు పార్టీ సభ్యుడిగా ఉంటూ స్థానికంగా పార్టీ చేపట్టిన అనేక పోరాటాల్లో కీలక భూమికను పోషించారు. సర్పంచ్‌గా ఉన్న సమయంలో నవలాకులతోట ప్రాంతంలో హైస్కూల్ నిర్మించడంలో ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిది. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సుమారుగా 40 ఏళ్ల పాటు స్థానిక ప్రజలకు ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివి. ఆయన మరణ వార్త తెలుసుకున్న స్థానికులు, సిపిఎం, యువజన సంఘం నాయకులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేనదంటూ పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రెహమాన్ భౌతికకాయాన్ని సందర్శించిన సిపిఎం శ్రేణులు (జిల్లా కమిటీ, నగర, రూరల్ కమిటీ, యువజన సంఘాలు) పార్టీ జెండాను కప్పి ఘన నివాళి అర్పించారు. రాష్ట్ర కమిటీ ప్లీనంలో పాల్గొన్న జిల్లా కమిటీ సభ్యులు ఎండి రెహమాన్ మృతికి సంతాపం తెలియజేస్తు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ప్రకటన విడుదల చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, నగర,రూరల్ కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, బత్తల కృష్ణయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు, సూర్యనారాయణ, మూలం ప్రసాద్, ఎం.వి. నరసింహ, కిన్నెరకుమార్, ఎండి అజీజ్, కొండా ప్రసాద్, ఎం.సుధాకర్, స్థానిక శాఖ సభ్యులు పాల్గొన్నారు.

భూ అక్రమణ అడ్డగింత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని 15వ వార్డు పరిధిలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటుండగా టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజారెడ్డి శుక్రవారం స్థానిక ప్రజలతో కలిసి ఆక్రమణలను అడ్డుకొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మతో కలిసి స్థానిక తహశీల్దార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పులిమి శైలజారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో 15వ వార్డు పరిధిలో తిప్పపోరంబోకు ప్రభుత్వ భూములు ఆక్రమణదారులు రాత్రికి రాత్రి ఆక్రమించి వాటిని లక్షలకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటూ స్థానికులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. శుక్రవారం ఆ భూమిని చదును చేస్తూ ఉండగా, తమకు తెలియడంతో వెంటనే స్పందించి ఆక్రమణ చోటుకు చేరుకొని జెసిబి వాహనాన్ని అడ్డుకున్నామన్నారు. వారితో వాగ్వాదానికి దిగి వెంటనే మున్సిపల్ కమిషనర్‌కు సమాచారం ఇచ్చామని తెలిపారు. వెంటనే జెసిబి పనులు నిలిపివేసి ఆక్రమణదారులు అక్కడ నుండి వెళ్లిపోయారన్నారు. ఇక్కడ ఉన్న ఈ స్థలాన్ని గతంలో వైసిపికి చెందిన వారు ఆక్రమించుకుంటూ రూ.లక్షలు సొమ్ము చేసుకున్నారన్నారు. అధికారంలో లేకపోవడంతో వారిని అడ్డుకోలేక చూస్తూ ఉండిపోవాల్సి వచ్చిందన్నారు. ప్రస్తుతం ఇటువంటి ఆక్రమణలను తమ ప్రభుత్వం ప్రోత్సహించదని తెలిపారు. ఎంఎల్ఎ ఆనం రామ నారాయణ రెడ్డి దృష్టికి ఈ సమస్య తీసుకువెళ్లి వారి ద్వారా ఇక్కడ స్థానిక గిరిజనులకు ఉపయోగపడే విధంగా ఈ స్థలాన్ని ఉపయోగించుకుంటామన్నారు. అప్పటి వరకు అధికారులు స్థానికులను కాపాడాలని కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం స్థానికులతో కలిసి తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు మంగమ్మ, లక్ష్మి సునీత, పిడికిటి వెంకటేశ్వర్లు, ప్రవీణ్, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, టిడిపి నేతలు

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్‌ఎఫ్‌ఐ నిరంతర పోరాటం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్‌ఎఫ్‌ఐ నిరంతరం పోరాటాలు చేస్తుందని జిల్లా అధ్యక్షుడు విన్ను నరేంద్ర అన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణ ప్లీనరీ సమావేశం స్థానిక సిపిఎం (చెర్లో రమణారెడ్డి భవన్)లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను.నరేంద్ర ఈ ప్లీనరీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి సమస్యలపైన విద్యార్థులుగా చదువుకునే దశ నుండి ఎస్‌ఎఫ్‌ఐలో పని చేయడం వల్ల విద్యార్థులు తమ సొంత సమస్యలను సైతం వారి పరిష్కరించుకునే సత్తా సామర్థ్యం వస్తుందని తెలిపారు. అలాగే చదువులో ఉన్న విద్యార్థులకు విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు తెలుస్తాయన్నారు. అందులో భాగంగానే ఎస్‌ఎఫ్‌ఐ కమిటీలు అన్నీ కూడా చదువుకునే విద్యార్థులతోనే ఉంటాయని తెలిపారు. కావున ఆత్మకూరు పట్టణ ప్లీనరీ సమావేశంలో భాగంగా కేవలం విద్యార్థులు ఏదైతే చదువులో ఉన్న విద్యార్థులను మాత్రమే కమిటీ నిర్మాణంలో ఉంటే బాగుంటుందని వారు తెలియజేశారు. అనంతరం ప్లీనరీ సమావేశంలో నూతన అధ్యక్ష కార్యదర్శులను ఎస్.కె.ఖాదర్ బాషా, ఎన్.చక్రిలను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శిగా శ్రీను, కార్తీక్, భరణి, మనోజ్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా బాదుల్లా, వై.కార్తీ, నాని, జావిద్‌బాషా, ప్రతాప్, ఆసిఫ్, విష్ణు తదితరులు ఎన్నుకున్నారు.



ప్లీనరీ సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

రేపు సోమశిలకు మంత్రులు రాక

ప్రజాశక్తి-అనంతసాగరం : రాష్ట్ర దేవాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణతో కలిసి ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదివారం సోమశిల జలాశయాన్ని పరిశీలించనున్నారు. సోమేశ్వరాలయం, కండలేరు రిజర్వాయర్‌ను మంత్రులు పరిశీలిస్తారు. అనంతరం కండలేరు జలాశాయ అతిథి భవనంలో మంత్రులు జలవనరులశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ప్రధానంగా సోమశిల ఆఫ్రాన్, రక్షణ గోడ నిర్మాణ పనులు, గేట్ల మరమ్మతులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేసేలా మంత్రులు ఇరిగేషన్ మంత్రికి వివరించనున్నారు.

ఎంఎస్‌ఒగా సుమ బాధ్యతలు



ప్రజాశక్తి-ఉదయగిరి : నూతన ఎంఎస్‌ఒగా బెస్త సుమ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్నాడు జిల్లా గురజాల మండలం నుండి బదిలీపై ఉదయగిరి మండలం తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించేందుకు వచ్చామన్నారు. విధి నిర్వహణలో మండల ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

సాగుదారుల హక్కు పత్రాలపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని నువ్వురుపాడు, బట్టేపాడు రైతు సేవాకేంద్రం పరిధిలోని రైతులకు పంట సాగుదారులకు హక్కు పత్రాలు మంజూరుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి దేవసేనమ్మ సిసిఆర్‌సి కార్డులు పొందాలని సూచించారు. కార్యక్రమానికి హాజరైన మండల వ్యవసాయ అధికారి కె.కిషోర్ బాబు, విఆర్ఒ ద్వారా కెసిఆర్‌సి కార్డులను పొందే విధానాన్ని సిసిఆర్‌సి కార్డుల ఆవశ్యకతను, సందేహాలను నివృత్తి చేశారు. నువ్వూరుపాడు సర్పంచి కటారి దొరసానమ్మ, నువ్వూరుపాడు, బట్టేపాడు విఆర్ఒలు, రమణయ్య, ఎస్.కె.బికారి సాహెబ్, విఆర్‌ఎలు ప్రవళిక, ఝాన్సీ రాణి పాల్గొన్నారు.

డిప్యూటీ సిఎం చిత్రపటం అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలో అరుంధతీయవాడ సచివాలయం 5, 12, 13, 14వ వార్డులకు సంబంధించిన, మండల రిసోర్స్ సెంటర్ సచివాలయం 15, 16, 18వ వార్డుకి సంబంధించిన సచివాలయంలో ఆత్మకూరు నియోజవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ సూచనల మేరకు జనసేన నాయకులు లక్ష్మిశెట్టి మాధవ ఆధ్వర్యంలో డిప్యూటీ సిఎం కొణిదల పవన్‌కళ్యాణ్ చిత్రపటం అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు జెపి ప్రసాద్, వంశీ, సురేంద్ర, గణేష్, కిరణ్, వంశీ, రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

'నృత్య రూపకం' ప్రదర్శన

ప్రజాశక్తి-కావలి : తెలంగాణా సారస్వత పరిషత్తులో గురువారం రాత్రి "మనం ఫౌండేషన్" 8వ వార్షికోత్సవం సందర్భంగా కావలి సంయుక్త నృత్య కళానిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత ఆధ్వర్యంలో ఆమె శిష్యులు 16మంది చిన్నారులు "శ్రీ శ్రీనివాస కళ్యాణం నృత్య రూపకం" ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సెంట్రల్ మినిస్టర్ సముద్రాల. వేణుగోపాలచారి, సినీ హీరో సుమన్, మనం ఫౌండేషన్ ఫౌండర్ అడ్వకేట్ చక్రవర్తి, డాక్టర్ గజల్ శ్రీనివాస్, విశ్రాంత జడ్జి డాక్టర్ బి.మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాట్య గురువు గంగపట్నం లిఖితను ప్రత్యేకంగా అభినందించి పద్మ ప్రతిభా పురస్కారం అందజేశారు. చిన్నారులను ఆశీర్వదించి అభినందించారు. సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వశిష్ట కళాశాలకు విద్యార్థులే గుర్తింపు

ప్రజాశక్తి-కావలి : వశిష్ఠ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ కళాశాల పేరును సార్థకం చేస్తూ జూనియర్ ఇంటర్మీడియట్‌లో, స్టేట్ ఫస్ట్, సెకండ్, థర్డ్ ర్యాంకులతోపాటు అత్యధిక మార్కులు సాధించి, కళాశాలకు కీర్తిప్రతిష్టలు తెచ్చిపెట్టారని కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటక్రిష్ణారెడ్డి కొనియాడారు. శుక్రవారం స్థానిక వశిష్ఠ జూనియర్ కళాశాల " ఫ్రెషర్స్ డే " సందర్భంగా జరిగిన సభలో అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జూనియర్ ఇంటర్ ఎం.పి.సి.లో వి.శ్రీపూజిత 467/470 మార్కులు తెచ్చుకుని స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది. ఎం.చందు ప్రియ, కె.లక్ష్మీ హరిత 466/470 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంకులు సాధించారు. 465/470మార్కులతో స్టేట్ థర్డ్ ర్యాంకులను ఎన్.వి. సంజన, వి.వి.సాయి హనీసి, బి.హన్సిక, పి.సౌజన్య సాధించారు. మరో 12మంది విద్యార్థులు 460కి పైగా మార్కులు సాధించారు. వీరందరికి ఎం.ఎల్.ఎ. క్రిష్ణారెడ్డి బహుమతులు, మొమెంటోలను అందజేశారు. వశిష్ఠ జూనియర్ కళాశాల డైరెక్టర్ కోట సురేంద్ర రెడ్డి, కావలి డిఎస్‌పి ఎం.వెంకటరమణ, ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఉప్పాల రామమూర్తి, అధ్యాపకులు మార్కస్, టిడిపి నాయకులు గుత్తికొండ కిషోర్ బాబు, జి.రాజకుమార్ చౌదరి, జ్యోతి బాబురావు, జనసేన నాయకులు పోబ్బా సాయి విఠల్, మన్నెపల్లి రిషికేష్, బిజెపి నాయకులు జి.భరత్‌కుమార్ యాదవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

'డిబిఎస్' విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-కావలి : స్థాపించిన మెదటి సంవత్సరంలోనే డిబిఎస్ పాలిటెక్నిక్ కళాశాల ఉత్తమ ఫలితాలు సాదించడంపై డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి. సుధీర్‌నాయుడు హర్షం వ్యక్తం చేశారు. విభాగాల పరంగా ట్రిపుల్ ఈ విభాగం నుండి 9.13 జిపిఎతో కె.అభిలాష్ అనే విద్యార్థి ముందుంజలో నిలవగా, ఇసిఇ విభాగం నుండి 8.24 జిపిఎతో ఎస్.కె.జాకీర్ అనే విద్యార్థి మొదటి స్థానంలోనూ సిఎస్‌ఇ విభాగం నుండి 7.9 జిపిఎతో పూజశ్రీ అనే విద్యార్థిని ప్రథమ స్థానంతో సత్తా చాటగా, ఇదే విభాగానికి చెందిన సిహెచ్.అరుణ్ 7.7 జిపిఎతో తరువాతి స్థానంతో తన ప్రతిభ చాటారు. మంచి ఫలితాలు కళాశాలకు సాధించి పెట్టిన ప్రతి విద్యార్థిని, విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్యామ్‌సుందర్, కళాశాల పరిపాలన అధికారి జి.రమేష్‌బాబు, పరీక్ష విభాగ అధిపతి ఎన్.వి. కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి : సీజనల్ వ్యాధులైన డయేరియా, డెంగీ, చికున్‌గున్యా, మలేరియా వ్యాధుల నివారనపై గండిపాలెం పిహెచ్‌సి వైద్యాధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగే కార్యక్రమంలో ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు, ఆరోగ్య విద్యాధికారి కలసపాటి. వెంకటసుబ్బయ్య మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్.జి.నౌషద్ బాబు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు డయేరియా డెంగీ వ్యాధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాల కేశవులు, ఉపాధ్యాయులు షరీఫ్, నారాయణ, ఎం.ఎల్.హెచ్.పి అరుణ్ బాబు, ఎ.ఎన్.ఎం. నూర్జహాన్, ఆరోగ్య సహాయకులు శ్రీనివాసులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.20లకే రూ.2లక్షల ప్రమాద బీమా

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పిఎంజెబివై పథకం ద్వారా రూ.20 బ్యాంకులో ప్రీమియం చెల్లిస్తే రూ.2 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ టిఎస్ ప్రదీప్ కుమార్ తెలిపారు. ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా విభాగంలో శుక్రవారం మెప్మా సిబ్బంది ఆర్‌పిలు, సిఒ, సిఎంఎంలతో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రదీబ్ కుమార్, ఆర్‌సిలు సమీక్ష సమావేశం నిర్వహించారు. బి.ఎల్. సురేంద్ర, ఐబి అంకయ్య, సిఒ మాధవి, ఆర్‌పిలు పాల్గొన్నారు.

గత ప్రభుత్వ పథకాలను అమలు చేయొద్దు..

ప్రజాశక్తి-కావలి : గత వైసిపి ప్రభుత్వ పథకాలను అమలు చేయవద్దు అని మంత్రి నారా లోకేష్‌ను కోరుతున్నట్లు దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలలో 3, 4, 5 తరగతులు చదివే ప్రాథమిక పాఠశాల విద్యార్థులను హైస్కూలులో కలిపి, జగన్ గ్రామస్థాయిలోని పాఠశాలలను నాశనం చేశారని తెలిపారు. అదేబాటలో మంత్రి లోకేష్ నడవొద్దని నిరసన తెలియజేస్తూ శుక్రవారం జిల్లా డిప్యూటీ విద్యాశాఖ అధికారి రఘురామయ్య కార్యాలయం ఎదుట దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎన్.రవికుమార్, పి.శ్రీనివాసులు, ముక్కు మోహన్‌రావు, నూనె శ్రీనయ్య ఉన్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

ప్రజాశక్తి-కావలి : ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా ధరించి జీవితాలకు రక్షణ కల్పించు కోవాలని కావలి లోక్ అదాలత్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జీ శోభ పేర్కొన్నారు. శుక్రవారం లోక్ అదాలత్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్, స్పెషల్ మేజిస్ట్రేట్ పరుశురాం, కావలి బార్ ప్రెసిడెంట్ సురేంద్రరెడ్డి, సెక్రటరీ ఎం.జయప్రకాష్, న్యాయవాదులు జి.మాల్యాద్రి, ఎన్.ఎస్.కిరణ్‌కుమార్, నరసింహారావు, వేణు మాధవ్, ఎస్.ఎక్స్. కెనడీ, వి.లక్ష్మీ నారాయణరెడ్డి, వై.వెంకట రమణ, న్యాయవాద గుమస్తాలు, సిబ్బంది, పాల్గొన్నారు.

కౌలు రైతులకు గ్రామసభ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు సచివాలయం-1లో శుక్రవారం బోగోలు మండలం వ్యవసాయ అధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో కౌలు రైతులకు గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. విఆర్ఒ కిరణ్, అగ్రికల్చర్ హరిణి, మాజీ ఎంపిటిసి ముంతాల వెంకన్న, ఎస్ ఎస్ యాదవ్, కౌలు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన 'ఇస్కల'

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను జిల్లా ఎస్‌సి అండ్ ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, న్యాయవాది ఐ.సాయి ప్రసాద్ శుక్రవారం విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో బి.సి. నాయకులు ఆర్.కుమార్, లంకె మహేష్, కె.వి.రావు, తదితరులు పాల్గొన్నారు.

హుస్సేన్ కుంట అన్యాక్రాంతం..

- అక్రమ మార్గంపై పలువురు విమర్శలు

ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణంలోని సర్వే నెంబర్ 1137 హుస్సేన్ కట్టను పెకిలించి స్థలాన్ని అక్రమించి ఆ భూ యజమాని తన పొలానికి దారి ఏర్పాటు చేసుకున్నారు. పట్టణంలో ఇంటి స్థలాలకు డిమాండ్ ఉండడంతో ఆ స్థల యజమాని ఈ దుస్సాహానికి ఒడిగట్టారని ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. హుస్సేన్ కుంటకు వందల సంవత్సరాల చరిత్రతో పాటు పట్టణ ప్రజల దాహార్తి తీర్చడంలో కీలక భూమిక పోషిస్తుందని ఈ కుంట నిండితే పట్టణంలో భూగర్భ జలాలు పెరిగి, పుష్కలంగా బోరు బావుల్లోకి నీళ్లు వస్తాయి. కుంట కాలువను ఆక్రమించితే భూగర్భ జలాలు అడగంటి పోతాయని పలువురు కోరుతున్నారు. హుస్సేన్ కుంట కాలువ కట్టను జెసిబి సహాయంతో సుమారు 40 నుంచి 50 అడుగులు తొలగించి రహదారిని ఏర్పాటు చేశారు. రెవెన్యూ అధికారులు స్పందించి ఈ దురాక్రమనను అడ్డుకోవాలని ప్రజా సంఘాల నాయకులు పట్టణవాసులు కోరుతున్నారు.



ఆక్రమణకు గురైన స్థలం

'ఉపాధి' పనుల్లో అవినీతి

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో భారీగా అవినీతి జరిగినట్లు అధికారులు గుర్తించారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఆవరణంలో 'ఉపాధి' పనులపై ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఆడిట్ సభ్యులు గ్రామాల్లో జరిన అవినీతిని బయటపెట్టారు. మండలంలో 25 గ్రామ పంచాయతీలు ఉండగా ఏడాదిలో రూ.12కోట్ల ఉపాధి పనులు జరుగగా, చేసిన పనులకు ఆడిట్ నెల రోజులు పాటు నిర్వహించారు. తనిఖీ సభ్యులు గుర్తించిన అక్రమాలను మండల సదస్సులో వెల్లడించారు. అనంతసాగరం, రేవూరు, పికెపాడు, బొమ్మవరం తదితర గ్రామాలలో పనికిరాని వారి పేర్లతో పనులు చేసినట్లు దొంగ మస్టర్లు సృష్టించి నిధులు స్వాహా చేశారన్నారు. రికార్డులు పరంగా చేసిన పనులకు క్షేత్రస్థాయి పరిశీలన చేసినప్పుడు పొంతనలేదని సిబ్బంది తెలిపారు. అనంతసాగరం చెరువు పరిధిలోని కాలువల్లో పూడుకుతీత పనులు చేసినట్లు రికార్డుల్లో నమోదు చేసి ఉండగా కాలువలో నీరు ఉందని కూలీలకు నగదు ఎలా ఇచ్చారని స్థానికులు నిలదీశారు. లక్షలాది రూపాయలు దుర్వినియోగం అయ్యాయని వాటిని రికవరీ చేసి ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పికెపాడులో జరిగిన పనుల్లో జరిగిన అవినీతిపై అధికారులను నిలదీశారు. పలుమార్లు ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలపై ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అడిషనల్ పిడి లక్ష్మీదేవి, ఎపిడి శంకర్ నారాయణ, జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు, ఇఇ వేణుగోపాల్, అంబుడ్స్ మెన్ వెంకటరెడ్డి, ఎంపిడిఒ తాజ్‌మస్రూర్, ఎపిఒ దయాసాగర్ ఉన్నారు.

'అన్న క్యాంటీన్'కు భవనం పరిశీలన

ప్రజాశక్తి-కావలి : పేదల ఆకలి తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న అన్న క్యాంటీన్‌కు సంబంధించిన భవనాన్ని శుక్రవారం ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పరిశీలించారు. ఆర్‌డిఒ వికె శీనా నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, తహశీల్దార్ నగేష్‌లతో కలసి ఎంఎల్‌ఎ భవనాన్ని పరిశీలించి, తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, జ్యోతి బాబు రావు, బిజెపి నాయకులు భరత్‌కుమార్ యాదవ్, మున్సిపల్ డిఇ సాయిరామ్, తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాస వారోత్సవాలు

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక గ్రామ సచివాలయంలో పశుగ్రాస వారోత్సవాలను పశుసంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గురుజయంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూలై 14వ తేదీ వరకు వారోత్సవాలు జరుగుతాయన్నారు. పశుగ్రాసంలో రకాలు, వాటి ప్రాముఖ్యత, వాడకం వల్ల కలిగే లాభాలు గూర్చి రైతులకు అవగాహన కల్పించారు. టిడిపి మండలాధ్యక్షులు జనార్ధన్ రైతులకు పశుగ్రాసం విత్తనాల సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాశక్తి-సీతారామపురం : పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని పబ్బులేటిపల్లి రైతు సేవా కేంద్రంలో పశుగ్రాస వారోత్సవ కార్యక్రమాన్ని పశువైద్యాధికారిణి వి.అనూష నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదెయ్య, రైతు సేవా కేంద్రం సిబ్బంది మహేశ్వరీ, గౌస్, నరేష్, రైతులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని పదవ తరగతి ఫలితాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ఎంపిడిఒ శ్రీనివాసులు, ఎంఇఒ వెంకటేశ్వర్లు వారిని అభినందించి బహుమతులు ప్రదానం చేశారు. విడవలూరు యుటిఎఫ్ ఆధ్వర్యంలో 2024 ఎస్‌ఎస్‌సి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలలో మొదటి, రెండవ, మూడవ స్థానాలు సాధించిన విద్యార్థులకు, మండల స్థాయిలో మొదటి, రెండవ, మూడవ స్థానాలు సాధించిన విద్యార్థులకు శుక్రవారం అవార్డులతో సత్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి విశ్వనాధ్, మైపాటి శ్రీనివాసులు, ఎం.మస్తానయ్య, ఆర్.శీనయ్య, విడవలూరు, రామతీర్థం స్కూళ్ల హెచ్‌ఎంలు రమేష్, శేషయ్య, బాబురెడ్డి, చలపతిశర్మ, తదితరులు పాల్గొన్నారు.



బహుమతులతో విద్యార్థులు

విద్యార్థులకు యూనిఫారం అందజేత

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని 16వ వార్డు ముసునూరు ఎస్‌టి కాలనీలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి యూనిఫారం అందజేశారు. కాలనీ వాసుల కష్టాలు తెలిసిన స్థానిక టిడిపి నాయకులు యూనిఫారం కుట్టించి ఎంఎల్‌ఎ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయించారు. మధ్యాహ్నం విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. ఎంఎల్‌ఎతో పాటు పాఠశాలను పరిశీలించిన కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి పాఠశాలకు అవసరం అయిన బెంచీలు, 4ఫ్యాన్లు అందజేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎంఇఒలు గోవిందయ్య, వెంకట సుబ్బయ్య, డిఎస్‌పి వెంకట రమణ, రూరల్ సిఐ కె.శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, నియోజకవర్గ లీగల్‌సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, ఏగూరి చంద్రశేఖర్, ఇగుటూరి మాల్యాద్రి, మోర్ల శివకుమార్ గౌడ్, తాతా వెంకటకృష్ణ గౌడ్, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



యూనిఫారం అందజేస్తున్న ఎంఎల్‌ఎ

తక్కువ ధరకే నాణ్యమైన సరుకులు

ప్రజాశక్తి-కావలి : సరసమైన ధరలలో నాణ్యమైన సరుకులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని రైతు బజార్‌లో సబ్సిడీపై ఇచ్చే నిత్యావసర సరకుల కౌంటర్‌ను, ఆయన ప్రారంభించారు. మార్కెట్లో 1కేజీ బియ్యం రూ.60 ఉండగా ఇక్కడ రూ.49, 1 కేజీ కందిపప్పు రూ.180 ఉండగా ఇక్కడ రూ.160లకే సబ్సిడీ రేట్లకు కౌంటర్ ప్రారంభమైందని తెలిపారు. ముందుగా రైతు బజార్‌లోని ప్రతీ షాప్‌ను ఆయన పరిశీలించారు. రైతు బజార్‌కు విచ్చేసిన ఎంఎల్‌ఎను రైతు బజార్‌లోని వ్యాపారులు, రైతులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. రైతుబజార్, డిఎస్‌పి కార్యాలయం ఎదుట పార్కింగ్‌ను ఆక్రమించి కనీసం లోపలకి వెళ్లడానికి దారి లేకుండా ఏర్పాటు చేసిన ప్రతి షాప్‌ను వెంటనే తొలగించాలని, పార్టీలు, హోదాలు చూడాల్సిన అవసరం లేదని, వెంటనే తొలగించాలని ఎంఎలఎ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కావలి ఆర్‌డిఒ వికె శీనా నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, డిఎస్‌పి వెంకట రమణ, తహశీల్దార్ నగేష్, రైతు బజార్ ఇఒ స్వరూప రాణి, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, లీగల్ సెల్ నాయకులు గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబు రావు, బిజెపి నాయకులు కందుకూరి సత్యనారాయణ, సివిసి సత్యం, జనసేన నాయకులు పొబ్బా సాయి విఠల్, సమ్మును వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఉదయగిరి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ప్రముఖ పారిశ్రామిక వేత్త యర్ర చిన్న బ్రహ్మయ్య సహకారంతో ప్రింటర్‌ను టిడిపి, జనసేన నాయకులు శుక్రవారం అందజేశారు. జిల్లా పార్లమెంట్ యువత కార్యదర్శి మాగుంట మాలకొండయ్య, జనసేన మండల కన్వీనర్ నాయబ్ రసూల్, ఎంఇఒ రమణయ్య, ప్రధానోపాధ్యా యులు వీరబాద్రారావు, టిడిపి నాయకులు, కొండయ్య, అజయ్, మదన్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణంలో శనివారం ఉదయం 8 నుండి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగునని విద్యుత్ శాఖ ఎఇ ఖుద్దూస్ బాషా పేర్కొన్నారు. ప్రతినెలా రెండో శనివారం విద్యుత్ మరమ్మతులు రోజుగా నిర్వహిస్తామని అందులో భాగంగా ఉదయగిరి పట్టణంలో ఉదయం 8 నుండి 11 గంటల వరకు మరమ్మతులు చేపడతామని విద్యుత్ వినియోగదారులు గమనించాలని కోరారు.

ప్రజాశక్తి-కావలి : రెండవ శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలవరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని పట్టణ ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఇ.వసంతరావు ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు గమనించగలరని కోరుతున్నామన్నారు.

విజయలక్ష్మికి ఉత్తమ సేవా అవార్డు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం జనతాపేట సబ్ పోస్ట్‌మాస్టర్‌గా పని చేస్తున్న ఆర్.వి. విజయలక్ష్మికి ఆమె తన వృత్తిలో 2023-24వ సంవత్సరంలో 572 నూతన పోస్టల్ ఖాతాలను ప్రారంభించి నందుకు గానూ ఆమెకు నెల్లూరు డివిజన్ స్థాయిలో ఎక్సలెన్స్ అవార్డును శుక్రవారం అందజేశారు. ఈ అవార్డును నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన భవన్‌లో పోస్ట్‌మాస్టర్ జనరల్ ఆదేశాల మేరకు డివిజన్ తపాలాశాఖ సూపరింటెండెంట్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. కాగా గతంలో 2010 సంవత్సరంలో ఆమె సేవలకు రాష్ట్రస్థాయి ఎక్సలెన్సీ అవార్డును అప్పటి రాష్ట్ర గవర్నర్ ఎస్.ఎల్. నరసింహం చేతుల మీదుగా అందుకున్నారు. అప్పటి నుండి ఆమె ప్రతి యేటా ఇలాంటి అవార్డులను అందుకుంటూనే ఉండడం విశేషం.



ఎంట్రన్స్ టెస్ట్‌లో శ్రావణ్‌కుమార్‌కు 2వ ర్యాంక్

ప్రజాశక్తి-బిట్రగుంట : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన రీసెర్చ్ కామన్ ఎంట్రన్స్ టెస్టులో రాష్ట్ర స్థాయి 2వ ర్యాంకు బోగోలు మండలం ఎస్‌విపాలెం మాజీ సర్పంచ్, మాజీ రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ మెంబరు కట్టిపల్లి భవాని - డాక్టర్ సింహాద్రి కుమారుడు కట్టపల్లి శ్రావణ్‌కుమార్ సాధించారు. శ్రావణ్‌కుమార్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సూరత్‌కల్‌లో కెమికల్ ఇంజనీరింగ్‌లో బిటెక్ ఎంటెక్ పూర్తి చేశారు. శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ యూనివర్శిటీ స్కాలర్‌గా ఉంటూ సివిల్స్‌లో ర్యాంకు సంపాదించడమే ధ్యేయమని తెలిపారు.



'నేను బడికి పోతా'



ప్రజాశక్తి-సంగం : జెడ్‌పి హైస్కూల్‌లో హెడ్‌మాస్టర్ బుజ్జయ్య నేను బడికి పోతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఇఒలు జానకిరామ్, మల్లయ్య పాల్గొని జెడ్‌పి హైస్కూల్ నుండి బ్యాంకు వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పిల్లలు బడికి పెద్ద పనికి అంటూ నినాదాలు చేశారు. అనంతరం జెడ్‌పి హై స్కూల్‌లో విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలోని దువ్వూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ .వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం 'నేను బడికి పోతా' కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యుడు తాటికొండ మోహన్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సుధీర్‌బాబు పాల్గొన్నారు.

ఎరువుల యాజమాన్యంపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-మర్రిపాడు : రైతులకు ఆత్మ వారి సౌజన్యంతో వరిలో సమగ్ర ఎరువుల యాజమాన్యంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం, వ్యవసాయ అధికారి యు.గీతా కుమారి పాల్గొని మాట్లాడారు. శాస్త్రవేత్త (సేద్య విభాగం) డాక్టర్ కె.కిరణ్‌కుమార్ రెడ్డి, వ్యవాయాధికారి సి.హెచ్.ఎస్. లక్ష్మి, స్థానిక నాయకులు పి.అజయ్ బాబు, కె.కృష్ణ, వి.ఆర్.ఒ. కె.సురేష్, ఎఇఒ ఎ.అనూష, విఎఎ లిఖిత పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి : ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ శుక్రవారం మద్దూరుపాడు టిడ్కో ఇళ్లని సందర్శించి, అక్కడున్న ప్రజల అందరిని కలిసి వారితో చర్చించి వారి సమస్యలను స్వయంగా ఆయనే తెలుసుకుని వారి సమస్యలనుపై అధికారులతో చర్చించి పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.